
తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, ఫిబ్రవరి 14, 2025 | సంపుటి-1 సంచిక-64 పేజీలు - 09
The Largest Readers Local Digital




# బీసీ బంధు చెరోసగం..!

ఒక్క పథకాన్ని ఇద్దరికి పంచి పెట్టిన నాయకులు

- లబ్ధిదారులకు తీరని అన్యాయం
- ఓటు బ్యాంకు కోసం లీడర్ల అత్యుత్సాహం
- అసలైన లబ్ధిదారుడికి తీవ్ర నష్టం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఉదంతం
- విచారణ చేస్తే బయటపడనున్న నేతల లీలలు

వివరాలు 3లో

అర్హులైన బీసీ వర్గానికి చెందిన నిరుపేదలు ఆర్థికంగా ఎదగడానికి.. కుల వృత్తులను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వ హయాంలో బీసీ బంధు పథకాన్ని ప్రవేశపెట్టింది.. ఈ పథకం ద్వారా లబ్ధిదారునికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందించింది. అయితే ఈ పథకం లక్ష్యం కొందరు రాజకీయ నాయకుల స్వార్థానికి ఉపయోగపడింది.. వడ్డించే వారు మనవాడు అయితే అద్దేముంది అన్న చందంగా బీఆర్ఎస్ నాయకులు తమ ఓట్ల రాజకీయానికి బీసీ బంధును సద్వినియోగం చేసుకున్నారు.. ఒక లబ్ధిదారునికి మంజూరైన పథకాన్ని ఇద్దరికి పంచి ఓటు బ్యాంక్ రాజకీయానికి తెరలేపారు.. దీంతో అసలు లబ్ధిదారునికి పథకం పూర్తిస్థాయిలో అందకపోవడమే కాకుండా.. పథకం లక్ష్యం నీరుగారిపోయింది.. బీసీ బంధుపై గత ప్రభుత్వ బీఆర్ఎస్ నాయకుల భాగోతం ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి.. అధికారులు ఈ విషయంలో లోతుగా విచారణ చేస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయి..

-పాపన్నపేట, (సిరిన్యూస్)

# సంగారెడ్డి బీజేపీ అధ్యక్షురాలిగా గోదావరి అంజిరెడ్డి

## ముందే చెప్పిన సిరి పత్రిక



భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా తిరిగి మళ్ళీ సి.గోదావరి అంజిరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధిష్టానం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం ఆ పార్టీ రాష్ట్రంలోని నాలుగు జిల్లాల అధ్యక్షుల పేర్లను ప్రకటించింది. అందులో సంగారెడ్డి జిల్లాకు గోదావరి అంజిరెడ్డి పేరును ఖరారు చేసింది. సంగారెడ్డి అధ్యక్షురాలిగా గోదావరినే నియమించనున్నట్లు సిరి దినపత్రిక ఇదివరకే ప్రచురించిన విషయం తెలిసిందే.

- సంగారెడ్డి, (సిరిన్యూస్)

3


పాతవారికే పట్టం!?

# క్షయ బాధితులకు అండగా ప్రభుత్వం

- క్షయ రహిత తెలంగాణ లక్ష్యం గా పనిచేస్తున్నాం
- వ్యాధి విస్తరించకుండా రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం స్క్రీనింగ్ కార్యక్రమాలు
- ఫార్మా కంపెనీలు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అభినందించిన మంత్రి దామోదర రాజ నర్సింహా

4



# పదవిలో ఉన్నా.. లేకున్నా ప్రజల్లో ఉంటా

- నేను సంగారెడ్డికి ఐఐటీ తీసుకొచ్చా
- కవిత తన ఉనికి కోసమే రాహుల్ గాంధీపై విమర్శలు
- కేసీఆర్ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి వెళ్లారు
- కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోతల రాయుళ్లు
- పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

2







యథేచ్ఛగా ఇసుక దందా

# ఇసుక అక్రమ రవాణాపై కొరడా!

సిరి కథనానికి స్పందన

- డంప్ చేసిన ఇసుక సీజ్
- అక్రమార్కులపై చర్యలు తీసుకుంటాం
- రెవెన్యూ అధికారుల హెచ్చరిక

ఎవరైనా మంజీరా నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే ఉపేక్షించేది లేదని, వారిపై కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని పాపన్నపేట తహసిల్దార్ సతీష్, ఏఎస్ఐ సంగన్న, ఆర్ ఐ లు నాగరాజు, శరత్ లు హెచ్చరించారు. గురువారం సిరి దిన పత్రికలో యథేచ్ఛగా ఇసుక దందా..మంజీర నది నుంచి అక్రమంగా తరలింపు అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నిబంధనలకు విరుద్ధంగా మంజీరా నదిలోంచి అక్రమంగా ఇసుకను తవ్వి ఎనికెపల్లి గ్రామంలో నిలువ ఉంచిన సుమారు 15 ట్రాక్టర్ల విలువ చేసే ఇసుకను సీజ్ చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా ఇసుక తవ్వకాలపై పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. సిరి దినపత్రిక ఇసుక అక్రమ రవాణాపై ప్రచురించిన కథనంపై అభినందించారు.

-పాపన్నపేట, ( సిరి న్యూస్)

# పదవిలో ఉన్నా.. లేకున్నా ప్రజల్లో ఉంటా

## పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 13 సిరి న్యూస్:** ప్రజల కోసం పొలిటికల్ గా నేను ఎప్పుడు రాష్ట్ర రాజకీయాలలో లైవ్ లోనే ఉంటానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు.అందుకే ఐటీఐఆర్ ను తెలంగాణ హైదరాబాద్ కు మంజూరు చేయించాలని గత మూడు సార్లుగా మీడియా ద్వారా కోరాను. మళ్ళీ ఇప్పుడు బీజేపీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి ని, బండి సంజయ్ ను కోరుతున్నానని అన్నారు. గాంధీ భవన్ లో గురువారం మీడియా తో ఆయన మాట్లాడుతూ కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోతల రాయుళ్ళని, వారికి పని తక్కువ కోతలు ఎక్కువ అని జగ్గారెడ్డి విమర్శించారు. పదేండ్లు కేంద్రం లో అధికారం లో ఉన్న బీజేపీ ఐటీఐఆర్ ఎందుకు ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ కు ఐటీఐఆర్ మంజూరు చేసే వరకు మీకు గుర్తు చేస్తూనే ఉంటానని, ఈ విషయం పై కిషన్ రెడ్డి ని, బండి సంజయ్ లకు వినతి పత్రం ఇస్తానన్నారు. సంగారెడ్డి కౌన్సిలర్ గా, మునిసిపల్ చైర్మన్ గా సంగారెడ్డి ఎమ్మెల్యే గా నియోజక వర్గ, జిల్లా రాజకీయాలలో లైవ్ గా ఉన్నాను. గెలిచినా ఓడినా రాష్ట్ర రాజకీయాల్లో లైవ్ గా ఉంటున్నాను ఉంటాను అని తెలిపారు.నేను సంగారెడ్డి కి ఐఐటీ తెచ్చాను, బీజేపీ ఎంపిల్లారా మీరు హైదరాబాద్ కు ఐటీఐఆర్ తీసుకు రండి అని పేర్కొన్నారు. కేసీఆర్ కేంద్రం లో బీజేపీ కీ అవసరం ఉన్నప్పుడల్లా పదేళ్ళపాటు బిఆర్ఎస్ ఎంపీల ద్వారా మద్దతుగా నిలిచారు. కానీ తెలంగాణ యువత కోసంభవిష్యత్ కోసం ఐటీఐఆర్ ను ఎందుకు అడగలేదని ప్రశ్నించారు.

**_కవిత తన ఉనికి కోసమే రాహుల్ గాంధీపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు.._**

కవిత తన ఉనికి కోసమే రాహుల్ గాంధీపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి దుయ్యబట్టారు. పింక్ బుక్ పేరుతో రేవంత్ రెడ్డిని కవిత అనవసరంగా రెచ్చగొడుతున్నారని గతంలో నరేంద్ర మోడీని రెచ్చగొట్టడం వల్లే నాలుగు నెలలు జైలుపాలయ్యారని అన్నారు. గురువారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి తమ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న వారి పేర్లను పింక్ బుక్లో రాస్తున్నామని కవిత చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. 'పింక్ బుక్ రాయడానికి కవితకు ఏం అవసరం వచ్చింది. పాపం ఆడపిల్లవు మొన్ననే నాలుగు నెలలు జైలుకు వెళ్లివచ్చావు. మిమ్మల్ని జైలుకు పంపితే మాకూ బాధనిపించింది. ఎన్నికలకు ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నారు. మీరు కూడా ప్రశాంతంగా మీ పని మీరు చేసుకోండి. కేసీఆర్ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి వెళ్లారు. చేసిన తప్పులంతా మీరే చేసి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుల చిట్టా రాయడం ఏంటి?' అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ భయంతోనే వరంగల్ కు రాలేకపోయారనే కవిత విమర్శలకు స్పందిస్తూ కవిత తన స్థాయిని తెలుసుకని మాట్లాడాలని ఆమె తన ఉనికిని కాపాడుకునేందుకు అలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తోడేళ్లకు భయపడే పార్టీ కాంగ్రెస్ కాదన్నారు. బీఆర్ఎస్ పని ఖతం అయిందని అసలు ఆ పార్టీ ఫీల్డ్ లోనే లేదని సెటైర్ వేశారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోతల రాయుళ్లని వాళ్లకు కోతలు ఎక్కువ పని తక్కువ అని జగ్గారెడ్డి విమర్శించారు. కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి ఐటీఐఆర్ ఇవ్వలేకపోయిందని రాష్ట్రాన్ని పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ దాన్ని సాధించడంలో విఫలం అయిందన్నారు. తెలంగాణకు ఐటీఐఆర్ వస్తే 35 లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని అందువల్ల కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణకు ఐటీఐఆర్ తెచ్చి తమ మగతనం చూపించాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీలు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఏం తీసుకురావాలో ఆలోచించాలి తప్ప కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏక్కడ సమావేశం అయ్యారు? ఎక్కడ భోజనం చేస్తున్నారో తెలుసుకోవడం కాదని విమర్శించారు. కచ్చితంగా ఐటీఐఆర్ వచ్చే వరకు పోరాడుతానన్నారు. అవసరం అయితే ఈ అంశంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ ని వ్యక్తిగతంగా కలుస్తానన్నారు.

**పదవులు అడుక్కోను:**

అడిగి తీసుకునే సంప్రదాయం నాకు లేదు. జగ్గారెడ్డి అవసరం పార్టీకి ఉంటే హైకమాండ్ పిలిచి పోస్టు ఇస్తుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగ్గారెడ్డి గురించి హైకమాండ్ కు రాష్ట్ర నేతలకు తెలుసు. రాహుల్ నిలబడతానన్నారు.

---

# డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా విద్యార్థుల ర్యాలీ

- గ్రామంలో హోరెత్తిన విద్యార్థుల నినాదాలు
- నల్లవల్లిలో కూరగాయలతో నిరసన



**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 13 సిరి న్యూస్ :** డంపింగ్ యార్డ్ పనులను పూర్తిస్థాయిలో నిలిపి వేసే వరకు చేపట్టిన ఉద్యమం ఆగదని జేఏసీ ప్రకటించింది. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళన 9వ రోజుకు చేరింది. నల్లవల్లి గ్రామంలో కూరగాయలతో నిరసన వ్యక్తం చేశారు. కొత్తపల్లి గ్రామంలో రెండు చేతులు జోడించి దండాలు పెట్టుతూ నిరసన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ కు తాము వ్యతిరేకమంటూ గుమ్మడిదల్ల మండలంలోని వికలాంగులు గురువారం నాడు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

**గ్రామంలో హోరెత్తిన విద్యార్థుల నినాదాలు..**

గురువారం నాడు మున్సిపాలిటీ గుమ్మడిదలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల తోపాటు వివేకానంద, అభ్యుదయ, శ్రీ వివేకానంద, ఏ ఎస్ విద్యా విహార్, ఇండో ఇంగ్లీష్ పాఠశాలల విద్యార్థుల ర్యాలీ దద్దరిల్లిపోయింది. ఈ డంపింగ్ యార్డ్ మాకొద్దు. మా ఆరోగ్యాలు నాశనం చెయ్యొద్దు అంటూ నినాదాలు హో రెత్తిపోయినాయి

**చురుకుగా తారు రోడ్డు పనులు..**

గుమ్మడిదల -నర్సాపూర్ ప్రధాన రహదారి నుండి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసిన ప్రదేశం వరకు తారు రోడ్డు ఏర్పాటు పనులు చురుకుగా సాగుతున్నాయి. చెత్తాచెదారం వేయడానికి 150 ఎకరాల స్థలం కేటాయించిన విషయం అందరికీ తెలిసినదే అందులో కొన్ని ఎకరాల భూమిని జెసిబి ల సహాయంతో చదును చేసే కార్యక్రమం చురుకుగా జరుగుతున్నాయి. తమకు కేటాయించిన భూములను డంపింగ్ యార్డ్ కు ఇచ్చారని ప్యారా నగర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు హై కోర్టు ను ఆశ్రయించగా తిరిగి సర్వే చేయాలని ఆదేశించడంతో సర్వే పనులు గురువారం చురుకుగా సాగుతున్నాయి.




---

# కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలి

- ఎంఆర్ఎఫ్ అంకినపల్లి పరిశ్రమ గేటు కార్మికుల ఆందోళన
- ఆందోళనకు మద్దతు పలికిన సీఐటీయూ

**సదాశివపేట, ఫిబ్రవరి 13 ( సిరి న్యూస్ )** సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఎంఆర్ఎఫ్ అంకినపల్లి పరిశ్రమ లో గత నాలుగు సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని ఈరోజు ఉదయం నుండి పరిశ్రమ లో పరిశ్రమల గేటు ముం దు ఆందోళన నిర్వహించడం కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్స్ ను సమస్యను పరిష్కరించాలని తక్షణమే కార్మికులను వెంటనే పర్మి నెంట్



చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పరిశ్రమ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న కార్మికులకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సంద ర్భంగా వి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ (APL) పరిశ్రమలో గత నాలుగు సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కార్మికులను తక్షణమే పెర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులను తీసుకునేటప్పుడు 3 సంవత్సరాల తర్వాత పర్మనెంట్ చేస్తానని యజమాన్యం చెప్పి కార్మికులను తీసుకుంటుంది . నెలకు పదివేల రూపాయలు ఇచ్చి కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటుందన్నారు . ఈ కార్మికులు ఇప్పటికీ పని చేయపట్టి నాలుగు సంవత్సరాలు అయిన ఇంతవరకు పర్మినెంట్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. కనీస వేతనం కూడా అమలు చేయకుండా తక్కువ జీతాలు ఇచ్చి పని చేయించుకుంటున్న ఎంఆర్ఎఫ్ యాజమాన్యంపై లేబర్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలు అడుగుతే మరుసటి రోజే గేటు దగ్గర ఆపేస్తున్నారు అన్నారు .యజమాన్యం కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలను ఆపాలని ఆయన అన్నారు కార్మికులు చేస్తున్న పోరాటానికి సిఐటి సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాబోయే కాలంలో వారి సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఎల్లవేళలా ముందంజలో ఉంటుందని ఆయన అన్నారు.

# బీసీ బంధు.. చెరోసగం!

- ఒక్క పథకాన్ని ఇద్దరికి పంచి పెట్టిన నాయకులు
- లబ్ధిదారులకు తీరని అన్యాయం
- ఓటు బ్యాంకు కోసం లీడర్ల అత్యుత్సాహం
- అసలైన లబ్ధిదారుడికి తీవ్ర నష్టం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఉదంతం
- విచారణ చేస్తే బయటపడనున్న నేతల లీలలు



**పాపన్నపేట, ఫిబ్రవరి 13(సిరి న్యూస్) :** అర్హులైన బీసీ వర్గానికి చెందిన నిరుపేదలు ఆర్థికంగా ఎదగడ◌ానికి...కుల వృత్తులను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వ హయాంలో బీసీ బంధు పథకాన్ని ప్రవేశ పెట్టింది..ఈ పథకం ద్వారా లబ్దిదారునికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందించింది. అయితే ఈ పథకం లక్ష్యం కొందరు రాజకీయ నాయకుల స్వార్థానికి ఉపయోగ పడింది...వడ్డించే వారు మనవాడు అయితే అడ్డేముంది అన్న చందంగా బీఆర్ఎస్ నాయకులు తమ ఓట్ల రాజకీయానికి బీసీ బంధును సద్వినియోగం చేసుకున్నారు..ఒక లబ్దిదారునికి మంజూరైన పథకాన్ని ఇద్దరికి పంచి ఓటు బ్యాంక్ రాజకీయానికి తెరలేపారు..దీంతో అసలు లబ్దిదారునికి పథకం పూర్తిస్థాయిలో అందకపోవడమే కాకుండా...పథకం లక్ష్యం నీరుగారిపోయింది...బీసీ బంధుపై గత ప్రభుత్వ బీఆర్ఎస్ నాయకుల భాగోతం ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి...అధికారులు ఈ విషయంలో లోతుగా విచారణ చేస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయి..

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద, బలహీన, బీసీ కుల వృత్తిదారులకు బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసింది. ఈ సాయాన్ని వృత్తిదారులు ముడి సరుకులు, యంత్ర పరికరాలు కొనుగోలు చేసేందుకు వంద శాతం సబ్సిడీతో అందించింది. పాపన్నపేట మండలంలో పలు గ్రామాలకు చెందిన సుమారు 169 మందికి బీసీ బంధు వచ్చినట్లు సమాచారం.

ఎన్నికల ముందు హడావిడిగా ప్రవేశపెట్టిన ఈ పథకం కింద లబ్ధిదారులకు ఇవ్వవలసిన లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ స్థాయిలో అక్కడక్కడ కొన్ని గ్రామాల సర్పంచులు, పార్టీ పెద్దలు ముందస్తుగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా అత్యుత్సాహం ప్రదర్శించి అసలైన లబ్ధిదారుల నుంచి 50 వేల రూపాయలను అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తికి పంచి పెట్టి ఓటు బ్యాంకు కోసం రెండు కుటుంబాలను తమకు అనుకూలంగా మలుచుకున్నారన్న ఆరోపణలు ఒక్కొక్కటిగా ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి.

ఇప్పటికే పాపన్నపేట మండలంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు తమ ప్రమేయం లేకుండానే తమ పేర్ల పైన విత్ డ్రా అయ్యాయని ఆందోళన చేస్తున్న క్రమంలో బీసీ బంధును చెరోసగం పంచి పెట్టిన సంఘటనలు మండల వ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నాయి.

గత ప్రభుత్వం ఒక లబ్ధిదారుడికి వివిధ యంత్ర పరికరాలు కొనుగోలు చేయడానికి సబ్సిడీతో లక్ష రూపాయలు సహాయాన్ని అందిస్తే రెండు కుటుంబాలకు పంచడం వలన యంత్ర పరికరాలు ఎలా కొనుగోలు చేయవచ్చనే చర్చ సాగుతుంది. అధికారం చేతిలో ఉందని కొంతమంది నాయకులు అనాలోచితంగా వ్యవహరించడం వలన రాబోవు పథకాలకు గత ప్రభుత్వంలో లబ్ధి పొందిన పథకాలతో ముడిపెడితే అసలు లబ్ధిదారునికి నష్టం జరిగే అవకాశం ఉంది. అదేవిధంగా బీసీ బంధు నుండి సగం పంచుకున్నా రెండవ సగం లబ్ధిదారుడు రాబోయే పథకంలో లబ్ధి పొందితే తనకు పంచి ఇచ్చిన వ్యక్తికి తిరిగి తనకు లబ్ధి జరిగిన పథకం నుంచి సగం ఇచ్చేస్తాడా..? అని అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా కొన్ని గ్రామాల్లో ఆర్థికంగా బలంగా ఉన్న నాయకులు బీసీబంధు తీసుకున్నారని ఆరోపణలు ఉండగా, వారు తీసుకున్న బీసీ బంధు లక్ష రూపాయల్లో మాత్రం పంపకాలు జరగకపోవడం గమనార్హం. మరోవైపు కొంతమంది యూసీలు సైతం ఇవ్వలేదని తెలుస్తోంది. ఇదే అంశంపైన జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తే మరిన్ని సంఘటనలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# సంగారెడ్డి బీజేపీ అధ్యక్షురాలిగా గోదావరి అంజిరెడ్డి

## ముందే చెప్పిన సిరి పత్రిక

**సంగారెడ్డి, ఫిబ్రవరి 13(సిరిన్యూస్) :** భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా తిరిగి మళ్ళీ సి.గోదావరి అంజిరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధిష్టానం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం ఆ పార్టీ రాష్ట్రంలోని నాలుగు జిల్లాల అధ్యక్షుల పేర్లను ప్రకటించింది. అందులో సంగారెడ్డి జిల్లాకు గోదావరి అంజిరెడ్డి పేరును ఖరారు చేసింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని మూడు జిల్లాలకు గాను ఇప్పటికే మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షునిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వాల్దాస్ మల్లేశ్‌గౌడ్‌ను నియమించిన విషయం తెలిసిందే. తాజాగా మహిళా కోటా కింద తిరిగి సంగారెడ్డి జిల్లాకు గోదావరిని నియమించారు. కాగా జిల్లా అధ్యక్ష పదవితో పాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల పేర్లను కూడా ప్రకటించారు. నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి మారుతిరెడ్డి, ఆందోల్ నుండి గౌరగల్ల యాదగిరి, జహీరాబాద్ నుండి వెరుపుల అశోక్, సంగారెడ్డి నుండి గొల్ల సత్యమ్మ, పటాన్‌చెరు నియోజకవర్గం నుండి పి.వీరారెడ్డిని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇలావుండగా సంగారెడ్డి అధ్యక్షురాలిగా గోదావరినే నియమించనున్నట్లు సిరి దినపత్రిక ఇదివరకే ప్రచురించిన విషయం తెలిసిందే. అలాగే సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా కొనసాగిన మోహన్‌రెడ్డిని తిరిగి అధిష్టానం నియమించే అవకాశం ఉన్నట్లు సమా చార ం. లేనిపక్షంలో కొత్త వారికి అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది.



# అన్యాయం చేస్తే సహించేది లేదు

- మా ప్రాణాలను అర్పించైనా డిడిఎస్ ఆస్తులను కాపాడుకుంటాం
- బాధిత మహిళా సభ్యుల ఆధ్వర్యంలో బహిరంగ సభ
- ఆర్ టి ఓ కార్యాలయం నుంచి డి డి ఎస్ వరకు ర్యాలీ



**ఝరాసంగం ఫిబ్రవరి 13 సిరి న్యూస్:** డి.డి.ఎస్ గ్రామాల మహిళా సభ్యుల బాధితులు బహిరంగ సమావేశంగురువారం జహీరాబాద్ మండలం పస్తాపూర్ లోనిర్వహించడం జరిగింది . ప్రముఖ మహిళ హక్కుల కార్యకర్త, డి.డి.ఎస్ వ్యవస్థాపక సంభ్యులు వసంత కన్నాభిరాన్, కె. ఎస్ గోపాల్ ఆధ్వర్యంలో ఈ సభ నిర్వహించారు .డి. డి.ఎస్ గ్రామాల మహిళా సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, హక్కుల సంఘాల బాధ్యులు తమ గొంతును వినిపించారు.

సభ అనం తరం జిల్లా అధికార్లకు వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని అందు లో సంఘం బాధితులు ప్రధాన డి మాండ్ లను వివరించారు. దేశ, విదేశాల దాతల నిధులతో గ్రామాలలో పేదరిక నిర్మూలన కోసం 1979లో ఏర్పడగా ఈ పేదల సహకార సంఘం వ్యవస్థలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం న్యాయవిచారణ జరిపించాలన్నారు. గ్రామ సంఘం సభ్యులు.డిడిఎస్ ఉమ్మడి యాజమా న్యం తో రిజిస్టర్ చేయబడ్డ భూమిని సంస్థ లోపోయికారిగా విక్రయించింది. అమ్మిన భూముల లెక్కలు చేసి అందులో సభ్యులకు చెందిన వాటా చెల్లించాలి. 3 కోట్ల రూపాయల రివాల్వింగ్ ఫండ్ (రేవోలింగ్ ఫండ్ ) లెక్కలు చేసి, వడ్డీ తో సహా సభ్యులకు అందులోని వాటా చెల్లించాలి. డి.డి. ఎస్ సంస్థ 20 సంవత్సరాల క్రితం బ్యాంకులో ఎఫ్.డి గా నిల్వ ఉంచిన దాదాపు 63 లక్షల రూపాయల లెక్కలు చేసి సభ్యుల వాటాను వడ్డీ తో సహా చెల్లించాలి. సంఘం కార్యక్రమాలు నిలిచిపోయిన గ్రామాలలోని భూములను ఆగ్రామ సంఘం సభ్యులకి అప్పచెప్పాలి. నిమ్జ్ (NIMZ) కోసం ప్రభుత్వం సేకరించిన భూము లకు చెల్లించిన నష్టసంహారం నగదు ను జిల్లా కలెక్టర్ వారి వాటా ప్రకా రంగా సభ్యులకు అందచేయాలి. సహ కార సంఘం వ్యవస్థ గానడుస్తున్న ఈ సంస్థ కార్యక్రమాల నిర్వహణ జిల్లా కలెక్టర్ అజమాయిషీ కిందికి తేవాలి. వెంటనే గ్రామ సంఘాల సభ్యుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించాలని డిమాండ్ లలో పేర్కొనడం జరిగిందని బాధితులు పేర్కొన్నారు.

## అప్పుల బాధతో ఆత్మహత్య

### మృతుని భార్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**మెదక్ టౌన్, ఫిబ్రవరి 14 (సిరి న్యూస్)** మెదక్ పట్టణ ప్రముఖ కిరణ వ్యాపారి సాయిదీప్ రమేష్ ఆత్మహత్య కు అప్పుల వేధింపులే కారణమంటూ భార్య గాయత్రి పట్టణ పోలీస్ స్టేషన్ లో గురువారం ఫిర్యాదు చేసింది. మెదక్ పట్టణంలోని ప్రముఖ సూపర్ మార్కెట్ యజమాని మల్లికార్జున రమేష్ ఈనెల 11 న ఇంటి పై గల పెంట్ హౌస్ లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే. రమేష్ ఆత్మహత్యకు అప్పులు ఇచ్చిన వారి వేధింపులే ప్రధాన కారణం అంటూ భార్య ఫిర్యాదు చేయడం తో ఒక్కసారిగా మెదక్ పట్టణంలో చర్చనీయకం గా మారింది. భర్త రమేష్ ఈనెల 11 న ఉదయం 7:30 గంటలకు ఇంట్లో నుంచి బయలుదేరి షాప్ కు వెళ్లాడని అక్కడ అప్పులు ఇచ్చిన వాళ్లు వచ్చి, అప్పు తిరిగి ఇవ్వమని బెదిరించారని తెలిపారు. అందుకు మనస్తాపం చెందిన తన భర్త ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సూపర్ మార్కెట్ నిర్మాణం కోసం దాదాపు 30 మంది నుంచి రూ.. 30 కోట్ల వరకు అప్పు తీసుకున్నట్లు చెప్పారు. అప్పుల కోసం వేధించిన వారు షాప్ కు వచ్చిన బెదిరించినట్లు మృతుని భార్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వివరాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు మృతుని భార్య గాయత్రి తెలిపారు. అప్పు ఇచ్చిన వాళ్ళు ఎంతమంది ఉన్నారు. రమేష్ ను బెదిరించిన వారీ లో ఎవరెవరు ఉన్నారన్నది పోలీస్ విచారణలో తెలిసే అవకాశం ఉంది.

## విద్యుత్ సరఫరా చేయాలంటూ రైతులు ఆందోళన

**ఝరాసంగం ఫిబ్రవరి 13 సిరి న్యూస్:** త్రీఫేస్ విద్యుత్ సరఫరా సక్రమంగా చేయకపోవడంతో పొలంలో సాగు చేసిన పలు రకాల పంటలు ఎండు ముఖం పడుతున్నాయని మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామానికి చెందిన రైతులు మల్లికార్జున్ పాటిల్,రవీందర్, మాక్సద్,యాదగిరి లు గురువారం ఝరాసంగం విద్యుత్ కార్యలయం ముందు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత రెండు,మూడు రోజుల నుంచి త్రీఫేస్ విద్యుత్ సరఫరా రాకపోవడంతో కోత కు వచ్చిన ఆలు గడ్డ,శనగ, జోన్న, మొక్క జొన్న, చెరుకు,పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. విషయం సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదన్నారు. పంటల సాగు కోసం పెట్టుబడిగా లక్ష రూపాయలను వెచ్చించడం జరిగిందన్నారు.విద్యుత్ ఏఈ అందుబాటులో ఉండకపోవడం వల్లే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు.



# క్షయ బాధితులకు అండగా ప్రభుత్వం

- క్షయ రహిత తెలంగాణ లక్ష్యం గా పనిచేస్తున్నాం
- వ్యాధి విస్తరించకుండా రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం స్క్రీనింగ్ కార్యక్రమాలు
- ఫార్మా కంపెనీలు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అభినందించిన మంత్రి దామోదర రాజ నర్సింహ
- కంపెనీల ప్రతినిధులకు ప్రశంసా పత్రాల అందజేత



**అందోల్, ఫిబ్రవరి 13సిరి న్యూస్ :** క్షయ వ్యాధి బారిన పడిన బాధితుల చికిత్స కాలంలో 8 ఫార్మా కంపెనీలు తమ సిఎస్ఆర్ నిధులతో న్యూట్రిషన్ కిట్స్ ను ఉచితంగా అందిస్తున్నాయి .క్షయ వ్యాధి బాధితులకు ప్రభుత్వం నుండి ఉచితంగా మందులు, ప్రతినెల చికిత్స కోసం వెయ్యి రూపాయల నగదును అందిస్తున్నాం. క్షయ వ్యాధి నిర్మూలనకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను, యాక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నాం. వంద రోజుల పాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను ప్రభుత్వం నిర్దేశించిన 9 జిల్లాలలో ఉధృతంగా కొనసాగిస్తున్నాం. క్షయ వ్యాధి బాధితులకు అండగా నిలిచి సాయం అందిస్తున్న 8 ఫార్మా కంపెనీల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను అందజేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ హైదరాబాదులోని తన నివాసంలో నిక్షయ్ మిత్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రం లోని ప్రభుత్వం నిర్దేశించిన 9 జిల్లాలలో 8 ఫార్మా కంపెనీలు క్షయ బాధితులకు 2 కోట్ల 80 లక్షల రూపాయల విలువైన ఫుడ్ బాస్కెట్ (కిట్స్) ను తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో చికిత్స కాలం పూర్తి అయ్యేవరకు ప్రతి నెల న్యూట్రిషన్ కిట్స్ ను అందిస్తున్నందుకు మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా క్షయ బాధితులకు అండగా నిలిచి న్యూట్రిషన్ ఫుడ్ ను అందిస్తున్న కార్పొరేట్ ఫార్మా కంపెనీలైనా ఆరాజన్ ఫౌండేషన్, ఆప్టిమస్ డ్రగ్స్, బయోలాజికల్ ఈ, గ్లాండ్ ఫార్మా, మెట్రో కెమ్, నాట్కో ఫార్మా, గ్రాన్యూల్స్, సన్ ఫార్మాసిటికల్ కంపెనీల ప్రతినిధులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ తన నివాసంలో ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫార్మా కంపెనీలు అందిస్తున్న ప్రోత్సాహాన్ని మంత్రి అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో క్షయ నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సిఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు క్షయ వ్యాధి నిర్మూలన లో భాగంగా రాష్ట్రంలో అదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలలో (9 జిల్లాలలో) 100 రోజులపాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను ఉధృతంగానిర్వహిస్తున్నామన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అవగాహన, యాక్టివ్నెస్ ఫైండింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. క్షయ రహిత తెలంగాణ లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. క్షయ వ్యాధి విస్తరించకుండా రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం స్క్రీనింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. క్షయ వ్యాధి బారిన పడిన బాధితుల చికిత్స కాలంలో 8 ఫార్మా కంపెనీలు తమ CSR నిధులతో న్యూట్రిషన్ కిట్స్ ను ఉచితంగా అందిస్తున్నా మన్నారు. క్షయ వ్యాధి బాధితులకు ప్రభుత్వం ఉచితంగా చికిత్స, మందులు, ప్రతి నెల చికిత్స కోసం వెయ్యి రూపాయల నగ దును అందిస్తున్నామన్నారు. వంద రోజుల పాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను ప్రభుత్వం నిర్దేశించిన 9 జిల్లాలలో ఉధృతంగా కొనసాగిస్తున్నామన్నారు. క్షయ వ్యాధి బాధితులకు అండగా నిలిచి సాయం అందిస్తున్న 8 ఫార్మా కంపెనీల ప్రతినిధులకు ప్రశంసాపత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యద ర్శి డాక్టర్ క్రిస్టినా, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్ వి కర్ణన్, డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ కమల్ హాసన్ రెడ్డి, టీబీ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ డా.రాజేశం, డ్రగ్స్ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ రామ్ దాన్, డాక్టర్ శ్రీగణ, డా. మహేష్ పాల్గొన్నారు.

# భయం గుప్పిట్లో చదువులు




- కంది బాలికల పాఠశాలలో పెచ్చులు ఊడిపోయిన గదులు
- పసి మొగ్గలకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులు?
- మళ్లీ నారాయణఖేడ్ ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి
- జిల్లా విద్యాధికారి చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల మొర

**సంగారెడ్డి, ఫిబ్రవరి 13 ( సిరి న్యూస్ )** కంది మండలంలోని కంది గ్రామంలో మండల పరిషత్ బాలికల పాఠశాల లో విద్యార్థులను కేవలం రెండు గదుల్లో ఉంచి విద్యను బోధిస్తున్నారు. అది కూడా ఎప్పుడు పెచ్చులు ఊడి పడిపోతుందో తెలియని పరిస్థితి. పసి మొగ్గలకు అవన్నీ తెలియవు.ఇంట్లో అమ్మానాన్నలకు చెప్పి స్కూల్ కి వెళ్తున్నామని వస్తారు.మళ్లీ ఇంటికి వెళ్తారా లేదా తెలియదు. అలాంటి దుస్థితి ఈరోజు కంది బాలికల పాఠశాలలో కనిపిస్తున్నది. జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లను సంప్రదించగా ప్రస్తుతం భవనాలు నిర్మాణంలో ఉన్నాయని, అవి పూర్తిగా కాగానే విద్యార్థులను కొత్త బిల్డింగ్ లోకి షిఫ్ట్ చేస్తామని, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆ బిల్డింగ్ ఎప్పుడు పూర్తవుతుందో తెలియదు. కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా ఎప్పుడు పూర్తి చేస్తారో తెలియని పరిస్థితి. ఆలోపు ఏదైనా సంఘటన జరిగితే బాధ్యులు ఎవరు.వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి విద్యార్థులను వేరే గదిలోకి మార్చడం లేదా ఇంకేమైనా ఏర్పాట్లు చేయాలని కంది గ్రామస్తులు తెలిపారు. సదరు కాంట్రాక్టర్ నిర్మాణంలో ఉన్న భవనాన్ని ఎప్పటి వరకు పూర్తి చేస్తారు జిల్లా అధికారులు సైతం తెలియజేయలేదు. ఈ బిల్డింగ్ నుండి షిఫ్ట్ చేసి మరో సేఫ్టీ ప్లేస్ లోకి మార్చాలని కంది గ్రామస్తులు కోరుతున్నారు.

# డంపింగ్ యార్డ్ ను అడ్డుకుంటాం



■ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**నర్సాపూర్, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్):** ప్యారానగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణలో భాగంగా అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మా టల యుద్ధం నడుస్తుంది. ఈ డంపింగ్ యార్డ్ గత ప్రభుత్వంలో అనుమతి లభించిందని కాంగ్రెస్ పార్టీ విమర్శించగా ప్రతి విమర్శగా గురువారం నర్సాపూర్ లో సునీతా లక్ష్మారెడ్డి మీడియా సమావేశం నిర్వహించింది. ఆమె మాట్లాడుతూ ఈ డంపింగ్ యార్డ్ నిర్వహణ చేయాలంటే ముందుగా రైతుల 83 ఎకరాల భూములను సర్వే చేయించి తర్వాతనే పనులు ప్రారంభించాలి. కానీ ఎటువంటి సర్వే చేయకుండా పనులు ప్రారంభించడంతో పనులను ఆపి వేయాలని హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగిందని.. సర్వే చేయకుండా హడావుడిగా డంపింగ్ యార్డ్ నిర్వహణ చేస్తున్నారని నర్సాపూర్ నియోజకవర్గానికి ఒక శాపంగా తయారవుతుందని అన్నారు. అర్బన్ పార్క్ లో గెస్ట్ హౌస్ నిర్మాణం నర్సాపూర్ చెరువులో బోటింగ్ ఏర్పాటు చేస్తున్నాం. చెరువులో నీరు కలుషితమై పంట పొలాలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.2008-09 సంవత్సరంలో ఈ డంపింగ్ యార్డ్ ప్రారంభం జరిగిందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు కానీ, అప్పుడు ఎందుకు వ్యతిరేకించ లేకపోయారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకించారు. హరీష్ రావు, కేటీఆర్ దగ్గరకు వెళ్లి అడగగా ఫారెస్ట్ ల్యాండ్ అని చెప్పడంతో రెవిన్యూ అధికారులు ల్యాండ్ అలాట్మెంట్ చేశారని నిలుపుదల చేశారు.

కానీ 13 నెలల తర్వాత హడావుడిగా ఇప్పుడు ప్రారంభించారన్నారు. దీనిని వ్యతిరేకిస్తాం.. రాబోయే రోజుల లో ఈ డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని అడ్డుకుంటామని చెప్పారు.

# సగర శంఖారావ సభను విజయవంతం చేయాలి



**రామాయంపేట, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్):** ఈనెల 16న ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో.. నాగర్ కర్నూల్ లో తలపెట్టిన సగర శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా సగర సంఘం ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర పిలుపునిచ్చారు. గురువారం నాడు ఆయన రామాయంపేట లో మాట్లాడుతూ సగర జాతి హక్కుల కోసం నిర్వహించతలపెట్టిన నాగర్ కర్నూల్ సగర శంఖారావాన్ని మెదక్ జిల్లాలోni సగరులు నివసించే ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున సగరులు తరలిరావాలన్నారు. సగరుల హక్కుల సాధన కోసం మనం గళం విప్పడానికి ఇదే సరైన సమయమని, అందుకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఎన్నో ఏళ్లుగా సగరులకు ఎలాంటి రిజర్వేషన్లు లేకుండా నష్టపోతున్నామన్నారు. ముఖ్యంగా బీసీ డీలో ఉన్న సగరులను బిసి ఏ లో కలపాలని, సగర ఫెడరేషన్ ను, కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 59 ని సవరణ చేసి సగరులకు రిజర్వేషన్ సంఖ్య పెంచాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులకు అత్యధిక సీట్లు కేటాయించాలని, కార్మిక సంక్షేమ మండలి చైర్మన్ గా సగరున్నే నియమించాలని, అంతేకాకుండా బీసీల పట్ల శాపంగా మారిన ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ను సవరించాలనే తదితర న్యాయమైన డిమాండ్లతో బహిరంగ సభ జరుగుతుందన్నారు.

# త్రాగునీటి ట్యాంకుల పరిశీలన



**రామయంపేట, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్):** రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో, పెద్ద తండాలో ఎండాకాలంలో నీటి ఎద్దడి నివారణలో భాగంగా స్పెషల్ ఆఫీసర్, మండల తహసిల్దార్ రజనీకుమారి త్రాగు నీటి ట్యాంకులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రజనీ కుమారి మాట్లాడుతూ ఎండాకాలంలో ఎండలు విపరీతంగా దంచి కొడుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో త్రాగునీటి ఎద్దడికి నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. అదే విధంగా గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాలలో త్రాగునీటి ట్యాంకుల వద్ద వృధాగా నీరు పోకుండా నల్లాలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. నీటిని వృధాగా గ్రామాలలో నల్లాలు లేకుండా రోడ్లపైకి, మురుగు కాలువల ద్వారా పారిస్తున్నట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ కిరణ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య





**నారాయణఖేడ్, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్):** ఖేడ్ గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య తెలిపారు. గురువారం ఆయన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డితో కలిసి గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాల యానికి చదవడానికి వచ్చిన పాఠకులు, విద్యార్థులతో ముచ్చటించి గ్రంథాలయంలో అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా లేవా అనే విషయాలతో పాటు సమస్యలను తెలుసుకున్నారు. ఒకవేళ లేకపోతే అందుబా టులో లేని పుస్తకాలను తెప్పించడంతోపాటు ప్రభుత్వం తరపున గ్రంథాలయానికి ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. వారి వెంట నర్సింలు, రాయికోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్, నాయకులు సిద్ధారెడ్డి తదితరులు ఉన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం



**హత్నూర, ఫిబ్రవరి 13 సిరి న్యూస్ :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మాల్క కొమురయ్యకి మద్దతుగా హత్నూర మండల బీజేపీ అధ్యక్షుడు నాగప్రభు గౌడ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించి ఇంఛార్జి లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నూకల పద్మ రెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజమల్ల రెడ్డి, బీజేపీ మండల నాయకులు శ్రీశైలం, రాజేష్, రాజు కుమార్, మల్లేష్, నాగరాజు గౌడ్, సాయిరాం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా సక్రమంగా చేయాలంటూ రైతులు ఆందోళన



**ఝరాసంగం, ఫిబ్రవరి 13 సిరి న్యూస్:** త్రీఫేస్ విద్యుత్ సరఫరా సక్రమంగా చేయకపోవడంతో పొలంలో సాగు చేసిన పలు రకాల పంటలు ఎండు ముఖం పడుతున్నాయని మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామానికి చెందిన రైతులు మల్లికార్జున్ పాటిల్, రవీందర్, మాక్సద్, యాదగిరి లు గురువారం ఝరాసంగం విద్యుత్ కార్యలయం ముందు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత రెండు, మూడు రోజుల నుంచి త్రీఫేస్ విద్యుత్ సరఫరా రాకపోవడంతో కోత కు వచ్చిన ఆలు గడ్డ, శనగ, జోన్న, మొక్క జొన్న, చెరుకు, పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. విషయం సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదన్నారు. పంటల సాగు కోసం పెట్టుబడిగా లక్ష రూపాయలను వెచ్చించడం జరిగిందన్నారు. విద్యుత్ ఏఈ అందుబాటులో ఉండకపోవడం వల్లే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు.

# ఉత్సాహంగా పోతంశెట్టిపల్లి ప్రీమియర్ లీగ్



**కొల్చారం, ఫిబ్రవరి 13 సిరిన్యూస్:** కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో పోతంశెట్టిపల్లి ప్రీమియర్ లీగ్ (PPL) సీజన్-03 గురువారం నాడు ఉత్సాహంగా జరిగింది. ఫైనల్ మ్యాచ్లో విన్నర్ గా గెలుపొందిన విజేతలకు అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) 25000 రూపాయలు నగదు విన్నర్ టీం సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ క్రీడల్లో ఓడిన గెలిచినా క్రీడా నైపుణ్యం అభివృద్ధి చెందుతుంది. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడలు క్రమశిక్షణకు దోహదపడుతాయని ఆన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, రామకృష్ణ, ఉదయ్, విన్నర్ టీం సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలకు బొంగోని రాణి ఎంపిక



**గజ్వేల్, ఫిబ్రవరి 13(సిరి న్యూస్):** సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొంగోని రాణి గత ఆరు సంవత్సరాలుగా అనేక రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటూ గత ఏడాది జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని సిద్దిపేట జిల్లా కబడ్డీ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించి మంచి ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి క్యాంప్ ట్రయల్స్ కి ఎంపికైంది. బుధవారం జరిగిన ఫైనల్ ఎంపికలలో రాష్ట్ర కబడ్డీ జట్టులో చోటు దక్కించుకుంది. ఈనెల 14 నుంచి 18 వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో రాణి పాల్గొననుంది. ఈ సీనియర్ జాతియ స్థాయి మహిళా కబడ్డీ పోటీలకు జిల్లా నుంచి ఎంపికవడం పట్ల సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎన్ సి సంతోష్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివ కుమార్ మాట్లాడుతూ సీనియర్ మహిళా విభాగంలో జాతీయ స్థాయిలో సిద్దిపేట నుంచి వెళ్ళడం ఇదే తొలిసారి అని, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు హర్యానాకి వెళ్ళడానికి క్రిడాకారులందరికి విమాన ప్రయాణం కల్పించడం కూడా ఇదే తొలిసారి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు మరింత బలంగా మార్చడానికి ఈ ఎంపికలు చాలా పారదర్శకంగా జరిగాయని, కబడ్డీ క్రిడాభివృద్దికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కబడ్డీ క్రీడాలోకం ఎప్పుడూ రుణపడి ఉంటుందని తెలిపారు. అలాగే సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గద్దల రమేష్, సంపంగి రాజు ప్రేమ్ నారాయణ, రంగనాథ్, సంయుక్త కార్యదర్శులు శ్రీకాంత్, నరేంద్ర బాబు, మహేష్, కరుణాకర్, సిద్దిపేట జిల్లా మహిళా కమిషన్ కబడ్డీ కార్యవర్గం సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## భారత కోకిల సరోజినీ నాయుడు జయంతి



**జిన్నారం, ఫిబ్రవరి 13 సిరి న్యూస్:** జిన్నారం మండలంలోని కొడకాంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత కోకిల సరోజినీ నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమావతి మాట్లాడుతూ ఆమె స్వాతంత్ర సమరయోధురాలు భారతదేశం యొక్క మొదటి మహిళ గవర్నర్, మంచి రచయిత్రి ఆమె తెలంగాణ ఆడపడుచు ఎందరో మహిళలకు ఆదర్శం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటిఅద్దాల పంపిణీ



**నారాయణఖేడ్: ఫిబ్రవరి 13 (సిరి న్యూస్) :** కంటి సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి అద్దాలను డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఖేడ్ లయన్స్ క్లబ్ సహకారంతో నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈమధ్య నిర్వహించిన ఉచిత కంటిపరీక్షల శిబిరంలో కళ్లద్దాలు అవసరమైన వారిని గుర్తించగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి సొంతఖర్చుతో వారికి అవసరమైన కళ్లద్దాలను తయారు చేయించారు. వాటిని ఎమ్మెల్యే సోదరుడైన డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి చేతుల మీదగా అందజేశారు. నాయీబ్రాహ్మణ సంఘ జిల్లా కన్వీనర్ నరేందర్, లయ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్‌రావు, ఇతర బాధ్యులు మన్మథకిషోర్, చంద్రశేఖర్, హమీద్, మల్లేశం, నాయీబ్రాహ్మణ సంఘ బాధ్యులు గణపతి, లక్ష్మయ్య, బాలరాజు, పెంటయ్య, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్ పాల్గొన్నారు అనంతరం చంద్రశేఖర్‌రెడ్డిని శాలువాల తోసన్మానించారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి



- మార్చి8న జాతీయ లోక్ అదాలత్
- జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జి.భవాని చంద్ర

**సంగారెడ్డి, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ,రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికారసంస్థచైర్మన్ జి.భవాని చంద్ర గురువారం న్యాయవాదులతో వచ్చే నెల 8 వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ పై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం నందు న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ చేయదగ్గ పోలీస్‌కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమపై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహ భావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. న్యాయవాదులు అందరూ సహకారం అందించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలన్నారు.

ఈ సమావేశం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ,బార్ ప్రెసిడెంట్ విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తె, మెట్టెలు అందజేత



**శివంపేట్, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్ ):** శివంపేట్ మండలం చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన పేద కుటుంబం పట్నం నర్సింలు,లక్ష్మి దంపతుల కూతురు దీపిక వివాహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ రెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పెద్దపులి రవి, చిన్న గొట్టిముక్కల బూత్ అధ్యక్షులు భూమి రావు రమేష్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ ధరలకు ఎరువులను విక్రయించాలి : ఏడీఏ పుష్పవతి

**కౌడిపల్లి, ఫిబ్రవరి 12 (సిరి న్యూస్):** మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గేట్ సమీపంలో గల పిఏసిఎస్ సొసైటీ ఫర్టిలైజర్ దుకాణాన్ని గురువారం ఏడీఏ పుణ్యవతి ఏవో స్వప్న జాదవ్ తో కలిసి తనిఖీ నిర్వహించారు. షాపులోని రిజిస్టర్, బిల్ పుస్తకాలను ఆమె తనిఖీ చేశారు ఎంఆర్పి ధరలకే ఎరువులను విక్రయించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రస్తుత వరిలో ఆశిస్తున్న కాండం పురుగు సమస్య కారణంగా యూరియాని తగ్గించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ దుర్గాగౌడ్ సిబ్బంది కిషన్ ,అనిల్ ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓడిపోతామనే భయం

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికలలో ఓడిపోతాం అనే భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలు నిర్వహించటానికి సేవ పేరుతో ప్రజలను మభ్యపెట్టి టైంపాస్ చేస్తూ ప్రజల డబ్బు వృధా చేస్తున్నారని బిజెపి ఓబిసి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు అరుణ్‌రాజ్ శేరికార్ అన్నారు. పథకాల పేర్లతో ప్రజలకు అబద్ధాలు చెప్పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రజలకు మొండి చెయ్యి చూపించిందన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం ఎదురవుతోందని భావించి ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు

- పట్టభద్రులను బిజెపికి ఓటెయ్యాలని అడిగిన గోదావరి అంజిరెడ్డి







**సంగారెడ్డి, ఫిబ్రవరి 13 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్ సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా లోని కాలనీలో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి జిల్లా ప్రబారి శిల్పా రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్ మహాశయులను కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్న మైల్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి పోచారం రాములు , జిల్లా రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంజూరైన రోడ్లు వేయించలేని అసమర్థ ప్రభుత్వం



- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి విమర్శలు

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్):** కల్హేర్ మండలం మాసాన్ పల్లి, జాతీయ రహదారిపై కల్హేర్,మాసాన్ పల్లి,పొమ్య నాయక్ తండా,మర్డి, ఇంద్రానగర్, రాపర్తి గ్రామాలకు చెందిన ప్రజలు వారి గ్రామాలకు సంబంధించిన రోడ్లను నిర్మించాలని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీష్‌రావు కృషి వల్ల నారాయణఖేడ్ నియోజకవర్గానికి అనేక నిధులు రాబట్టి అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. అలాగే ఈ గ్రామాలకు సంబంధించిన రోడ్ల కోసం జీవో తెచ్చానని అన్నారు. ఈ పనులు ప్రారంభించే లోపే ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే ఏమి చేయలేకపోయాను అన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలుపొంది ఉంటే ఈపాటికి ఈ గ్రామాలకు సంబంధించిన రోడ్లు పనులు పూర్తి అయ్యేవని తెలిపారు. ఈ ఎమ్మెల్యే, ఎంపీ గెలుపొంది సంవత్సరం గడిచిన ఇంకా వీటి పనులు ప్రారంభించక పోవడంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ అధ్యక్షులు నారాయణరావు,మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,మాజీ ఆత్మ చైర్మన్ దిలీప్ కుమార్,మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుర్గారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి, మాజీ సర్పంచులు బాలయ్య, గోపాల్ రెడ్డి,గణపతి, రాములు నాయక్, యాకూబ్, దేవయ్య,మాజీ ఎంపీటీసీ మొగులయ్య,pacs చైర్మన్ గంగారెడ్డి,మాజీ ఉపసర్పంచులు సాయిలు,ప్రభు, నాయకులు నారాయణ, లక్ష్మణ్ నాయక్, విట్టల్ రెడ్డి, చంద్రప్ప స్వామి, వెంకటేశం,పండరి, విట్టల్,చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ సాగర్, భూమేష్,బాలరాజు తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ కో-ఆపరేటివ్ కమిటీ సమావేశం



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్):** గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పిసిసిల ఆధునీకరణతో పెంపొందించడం. కోఆపరేటివ్ కమిటీల సాధికారిక కార్యక్రమా లపై కోఆపరేటివ్ పార్లమెంటరీ కన్సల్టెంట్ కమిటీ మంత్రిత్వ శాఖకు మొట్టమొదటి సమావేశానికి కేంద్రం మంత్రి అధ్యక్షత వహించారు. ఈ కమిటీ సభ్యులు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ పాల్గొన డం జరిగింది. కేంద్రం ప్రభుత్వం వివిధ కార్యకలాపాలతో అనుసంధానించడం ద్వారా పి.ఎ.సి.ఎస్ బహుళార్థసాధనను చేస్తోంది. సహకార విశ్వవిద్యాలయం స్థాపనకు వేగంగా కదిలిస్తుంది. ఈ నిర్ణయాలు సహకార ఉద్యోగ సృష్టికి, వృత్తిపరమైన భాగస్వామ్యానికి దారితీస్తాయని ఈ సమావేశంలో చర్చించడం జరిగింది.


# సంగారెడ్డి పట్టణంలో పెరిగిన దోమల బెడద



- పడకేసిన పారిశుద్ధ్యం.. పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది
- మున్సిపాలిటీలో ఫాగింగ్ మిషన్ల కొరత
- మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్న పట్టణవాసులు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 13 ( సిరి న్యూస్):** సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో 38 వార్డుల్లో విపరీతమైన దోమల పెడితే పెరగడంతో పాటు మురికి కాలువలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. సంగారెడ్డి మున్సిపల్ అధికారులు పట్టణ పారిశుధ్యం పై పెద్దగా పట్టించుకోకపోవడంతో సంగారెడ్డి పట్టణవాసులు దోమల బెడదతో, మురికి కాలువలు నిండిపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగా 35 మంది వార్డు సభ్యులను నియామకం చేపట్టినప్పటికీ ఎక్కడ కూడా వారి యొక్క పని తీరు కనిపించడం లేదు. ముఖ్యంగా, కుంటలలో పేరుకుపోయిన చెత్త చెదారంతో దుర్గంధం వెదజల్లడంతో కాలనీవాసుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు పట్టణ ప్రజలు పేర్కొన్నారు. కనీసం రోజుకు ఒక వార్డు ( ఫాగింగ్ ) దోమల బెడద కొంతవరకు, తగ్గే అవకాశం ఉందని, దోమల ద్వారా, వివిధ రోగాల బారిన పడే అవకాశం ఉందని, ఇప్పటికే ఆసుపత్రిలో చుట్టూ తిరుగుతున్నామని పట్టణ ప్రజలు వాపోతున్నారు. వార్డులో ఉన్న ప్రత్యేక అధికారులు, ఎక్కడ ఉన్నారు ఎక్కడ డ్యూటీ చేస్తున్నారో ఎవరికీ తెలియని పరిస్థితి.వార్డు కౌన్సిలర్ల కాలం ముగిసిన తర్వాత నూతనంగా వార్డు సభ్యులు నియామకం చేపట్టారు. అయినప్పటికీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని దోమల పెడితే నివారణ కోసం మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సంగారెడ్డి పట్టణవాసులు కోరుతున్నారు.(ఫాగింగ్ యంత్రం) కేవలం అధికారుల ఇంటికే పరిమితమవుతుందని సామాన్యులు ఏం చేశారని, పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి పట్టణ పారిశుద్ధ్య నిర్మూలనలో భాగంగా సంగారెడ్డి పట్టణాన్ని దోమల పెడితే నుండి కాపాడాలని సంగారెడ్డి వాసుల విన్నపం. కేవలం అధికారుల ఇండ్లలో ఆఫీసులో చుట్టూ కాకుండా, కాలనీలలో కూడా ఫాగింగ్, దోమల నియంత్రించి , వాడి ప్రజలను రోగాలు వారిని పడకుండా, మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి పట్టణవాసులు మున్సిపల్ కమిషనర్ను కోరుతున్నారు. స్కూల్లలో సైతం విద్యార్థులకు దోమల పెడితే తప్పడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మున్సిపల్ సిబ్బంది స్పందించి ప్రతి వార్డులో( ఫాగింగ్) చేయాలని కోరుతున్నారు.

# ర్యాలీని విజయవంతం చేయాలి



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 13 (సిరి న్యూస్) :** ఖేడ్ పట్టణంలో ఫిబ్రవరి 15వ తేదిన బంజారా ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 14వ తేదీన ఉదయం 10 గంటలకు శ్రీ సంగ్రామ్ మహారాజు కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి ఆధ్వర్యంలో మంగల్ పెట్, దుర్గ భవాని మాత దేవాలయం నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వయా శివాజీ చౌక్ ,సేవాలాల్ చౌక్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతోంది అన్నారు అనంతరం మా ఫంక్షన్ హాల్ లో (మహ భోగ్ భండార్) అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరవుతున్నారు కావున ఇట్టి కార్యక్రమానికి నాయక్ కార్బరి పూజారులు,ఉద్యోగ సంఘాల నేతలు,ఇతర ఉద్యోగస్తులు ప్రజలు, ప్రజా ప్రతినిధులు,పార్టీలకు అతీతంగా ఇట్టి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయగలరని కోరారు.

# నల్లవాగు ప్రాజెక్ట్ నీటి నిల్వను పరిశీలన



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్) :**సిర్గాపూర్ మండల పరిధిలోని గురువారం నల్లవాగు ప్రాజెక్ట్ నీటి నిల్వను అధికారులతో కలిసి పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మాట ఇచ్చిన ప్రకారం తై బందు చేసిన ప్రకారం ఎక్కడ కూడా ఒక్క ఎకరం జొన్న పంట ఎండకుండా రైతులకు పంట చేతికి వచ్చే వరకు నీటిని అందివ్వాలని రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రాజెక్టు అధికారులు, రైతులు,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుత దాడిలో లేగదూడ మృతి



**రామయంపేట, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్):** చిరుత దాడి చేసి ఒక లేగ దూడను హత మార్చిన సంఘటన రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన దాసరి పెద్ద ఎల్లయ్య పొలం వద్ద ఉన్నటువంటి లేగ దూడను పులి దాడి చేసి హతమార్చడం జరిగింది. ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు రైతు సమాచారం ఇవ్వడం జరిగింది. కానీ అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి రాలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా శ్రీ కోటిబిల్వ లింగేశ్వర మఠం వార్షికోత్సవ వేడుకలు





**సదాశివపేట, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్) :**సదాశివపేట మండలం తంగడపల్లి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం, శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం గంగమయ్య గుట్ట 29వ వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని మొదటి రోజు షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివచార్య మహాస్వామి కరకమలములచే ప్రథమముగా గోపూజ, ధజారోహణము, యాగశాల ప్రవేశము, అఖండ దీపారాధన, ఆవాహికమంటపారాధన, అగ్ని ప్రతిష్ట నిర్వహించారు. పూజ గురువర్యులు లోక కళ్యాణం కోసం, భక్తులందరూ కూడా సస్యశ్యామలమైనటువంటి పంటలతో ,ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆలయ ప్రాంగణంలో ఏడు రోజులపాటు చండీ హవనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సాయంకాలం దేవి భాగవత పురాణము తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జంగం మహేష్ స్వామి, మడివాలయ స్వామి,విజయ స్వామి, ఓంకార్ స్వామి, బన్నయ్య స్వామి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రొసీడింగ్ ఆఫీసర్లకు శిక్షణ




**సదాశివపేట, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్) :**రెండవ ఆర్డినరీ గ్రామపంచాయతీ ఎన్నికల శిక్షణ కార్యక్రమం సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామ శివారులో ఓ ఫంక్షన్ హాల్లో ఎంపీడీవో లక్ష్మి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో లక్ష్మి మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా విధులు నిర్వహించి, విధులలో అల సత్వం ప్రదర్శించకుండా, సమయ స్ఫూర్తితో వ్యవహరించి, ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంతోష్ కుమార్, ఎంఈఓ శంకర్, ఎమ్ ఎన్ ఓ సుధాకర్, మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్ జోషి, కిష్టయ్య, సాయిబాబా, సదాశివపేట మండలంలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

## నలుగురికి గాయాలు





**చిలిపిచేడ్, ఫిబ్రవరి13 సిరి న్యూస్:** స్చిలిపిచేడ్ మండల పరిధిలోని చందూర్ గ్రామ శివారులో గురువారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం...చిలిపిచేడ్ మండలంలోని శీలంపల్లి గ్రామానికి చెందిన సులోచన,బాలరాజు దంపతులు జోగిపేట నుండి శీలంపల్లి ఇంటికి వెళ్తుండగా అందోల్ మండలం గడ్డిపెద్దపూర్ గ్రామానికి చెందిన శశిరేఖ,వెంకటేష్ వర్గల్ గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా చందూర్ గ్రామ శివారులో రెండు ద్విచక్ర వాహానాలు ఢీకొన్నాయి.దీనిలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, స్థానిక పోలీస్ సిబ్బంది గాయాలైన వారిని జోగిపేట ఆసుపత్రికి తరలించామని తెలిపారు. రెండు వాహానాలను సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలియామని పోలీసులు తెలిపారు.

# పత్తి కొనుగోలులో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**ఝరాసంగం, ఫిబ్రవరి 13 సిరి న్యూస్:** ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలంలో పత్తి కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ విమర్శించారు. ఆందోల్ నియోజకవర్గం లోని వివిధ పత్తి మిల్లులలో గత కొన్ని రోజులుగా పత్తి కొనుగోలు ఆగిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాయికోడ్ లోని పత్తి మిల్లు వద్ద కొన్ని రోజులుగా వేచిచూస్తున్న రైతులను కలిసి వారి సమస్యలను ఆడిగితెలుసుకున్నారు. సాంకేతిక సమస్యను సాకుగా చూపి రైతులను సతాయించడం కరెక్ట్ కాదని అన్నారు సాంకేతిక సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే పరిష్కరించి కొనుగోలను మొదలు పెట్టాలి లేదంటే మాన్యువల్ గా అయిన కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులకు కలవకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని అన్నారు. గత ఏడు రోజులుగా అనేకమంది రైతులు రాత్రింబవళ్లు నడిరోడ్డు మీదే పడుకుంటూ ఇక్కడే తింటూ కాలం గడుపుతుంటే అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రెండు రోజుల్లోగా సమస్య పరిష్కారం కాకపోతే రైతుల తరపున తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాయికోడ్ మండల అధ్యక్షుడు విటల్, తుకారం, మండల యూత్ అధ్యక్షుడు అంజి ముదిరాజ్, వీరభద్ర టెంపుల్ మాజీ చైర్మన్ సంగమేశ్వర పాటిల్, మాజీ చైర్మన్ వీర రెడ్డి అధ్యక్షుడు అంజి పిప్పడ్ పల్లి మాజీ సర్పంచ్ అనిల్ ,అల్లాపురం మాజీ సర్పంచ్ ప్రవీణ్, ఇటుకేపల్లి మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ మాజీ గ్రామ అధ్యక్షులు ధర్మాపూర్ రాయికోడ్ గ్రామ అధ్యక్షుడు శంషాధిపూర్ రాములు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు బసవరాజు పటేల్, శిరూర్ గ్రామ అధ్యక్షుడు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు

# నీ హయాంలో పది సంవత్సరాలు ఏం చేశావు?

- ప్రజా సంక్షేమాన్ని విస్మరించావ్
- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్) :**భూపాల్ రెడ్డి బుధవారం చేసిన ధర్నాకు గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు న్యాయవాది సంగన్న, రమేశ్ చౌహాన్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. భూపాల్ రెడ్డి నీ హయాంలో పది సంవత్సరాలు ఏం చేశావు? అవాకులు..చవాకులు పేలడం కాదు. ఇప్పటికైనా అవి మానుకో లేకపోతే నువ్వు చేసిన భూ దందాలను బయట పెడతామన్నారు. ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు..నీ జేబీఆర్ ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ పేరుతో 22 పనులు అలాగే పెండింగ్లో ఉన్నాయి. అవి చేసి చూపించు అప్పుడు మేమే మా ఎమ్మెల్యేతో మాట్లాడి నీకు బిల్లులు ఇప్పిస్తాం కానీ మా ఎమ్మెల్యే పై అనవసరంగా దుమ్మెత్తి పోయడం మానుకో నువ్వు కాంట్రాక్టర్, నీ కుమారుడు కాంట్రాక్టర్, మీరు చేసిన పనులు చూద్దామా ఎక్కడ పోయినా మీరు నాసిరకంగా పనులు చేశారు. మీ పాలనలో నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, ప్రజలకు అనేక సమస్యలు ఎదురయ్యాయని ఆరోపించారు. భూపాల్ రెడ్డి ప్రజలకు సేవ చేయకుండా స్వార్థ రాజకీయాలు నిర్వహించారని కాంగ్రెస్ నేతలు అన్నారు.మీ టిఆర్ఎస్ ఆయంలో నియోజకవర్గంలో రోడ్లు, తాగునీరు, విద్యుత్ సమస్యలు పెరిగిపోయాయని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి స్వప్రయోజనాల కోసం పాలన సాగించారని ఆరోపణలు చేశారు.భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలమైన ప్రత్యామ్నాయాన్ని ప్రజలకు అందిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని భూపాల్ రెడ్డి గత పాలనపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# పది అంశాలపై ఒక్కరోజు శిక్షణ



**సంగారెడ్డి, ఫిబ్రవరి 13 ( సిరి న్యూస్ ):**డిఆర్డిఏ సెల్ఫ్ హెచ్ది కార్యక్రమంలో భాగంగా ఎఫ్ఎన్డబ్ల్యుహెచ్ (ఫుడ్ న్యూట్రిషన్ హెల్త్ & వాష్) కార్యక్రమాల పై(ఎంఎస్ఓబి) ,హెల్త్ సబ్ కమిటీలకు ఒక్క రోజు శిక్షణలో బాగంగా జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి యం.జ్యోతి ఆదేశాల మేరకుఅదనపు గ్రామీణాభివృద్ధి అధికారి జంగారెడ్డి ఆధ్వర్యంలో డీపీఎంలు జయశ్రీ,మల్లేష్,కొమరయ్య,రవీందర్ డీపీఎం, ఏపీఎంలు రవిశేఖర్,విశ్వేశ్వర్, కుమార్, సీసీమారుతీ. శిక్షణ అంశాలు 1) ఆరోగ్యమే మహా భాగ్యం 2) ఆహారంతో ఆరోగ్యం 3) పోషకాలు నష్ట పోకుండా వంట చేసే పద్ధతులు 4)పిల్లలు పోషణ 5)రక్తహీనత 6) 1000 రోజుల ప్రాముఖ్యత 7) పిల్లల పోషణ కు పాటించే పద్ధతులు 8) చేతుల పరిశుభ్రత 9) శుభ్రమైన సమతు ల్యమైన ఆహారం 10)చెత్త నివారణ మరి యు పర్యావరణ పరిశుద్ధం అంశాల పై క్లుప్తంగా వివరించడం జరిగింది. అలాగే ఇట్టి శిక్షణకు గాయత్రి దేవి డిఎంహెచ్ఓ, మరియు లలిత కుమారి, డి డబ్ల్యు ఓ డిపార్ట్మెంట్ వారీగా వారు చేస్తున్న కార్యక్రమాలు సంగారెడ్డి, జహీరాబాద్ క్లస్టర్ (13) మండలాలకు సంబందించిన ఎం ఎస్, ఓబి, హెల్త్ సబ్ కమిటిలకు క్లుప్తంగా వివరించడం జరిగింది.

# ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వని బీఆర్ఎస్




- సేవ చేసిన వారికి గుర్తింపు లేదు.. పార్టీకి ఎంతో సేవ చేసాను
- అనివార్య కారణాలవల్ల పార్టీ మారే ఆలోచన వచ్చింది..
- మా నాయకుడు యాదన్న తోనే ఉంటాం..
- తెలంగాణ ఉద్యమకారుడు మధుసూదన్ చారి

**రామయంపేట, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్) :** 14 సంవత్సరాల నుండి బీఆర్ఎస్ పార్టీ లో విద్యార్థి విభాగం నుండి మండల అధికార ప్రతినిధి గా పార్టీ కి సేవలందించానని అయినప్పటికీ తనకు న్యాయం జరగలేదని ఉద్యమకారుడు మధుసూదన్ చారి ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయం లో బీఆర్ఎస్ పార్టీ లో పట్టణానికి సంబంధించి యువత లేని సమయం లో 100 మంది యువకులతో నా మిత్రులతో కలిసి అప్పుడు ఎమ్మెల్యే గా ఉన్న పద్మా దేవేందర్ రెడ్డి నాయకత్వం లో పార్టీ లో చేరడం జరిగిందని పేర్కొన్నారు. పార్టీ లో చేరగానే ఉమ్మడి మెదక్ జిల్లా టీఆర్ఎస్వీ జిల్లా కార్యదర్శి పదవి లభించిందన్నారు.విద్యార్థి నాయకుడిగా నా బాధ్యత ని నిర్వర్తిస్తూ పార్టీ కి పనిచేస్తున్న తరుణం లో పార్టీ పిలుపు మేరకు చురుగ్గా పాల్గొంటున్నానని టీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా కూడా అప్పటి జిల్లా అధ్యక్షులు మాదాసు శ్రీనివాస్ బాధ్యత లు ఇవ్వడం జరిగిందన్నారు.2014 తరువాత మెదక్ ఎమ్మెల్యే గా పద్మా దేవేందర్ రెడ్డి గెలుపొందినప్పుడు ఎన్నికల ప్రచారం లో నా సేవలను గుర్తించి రామాయంపేట ఉమ్మడి మండల ప్రచార కార్యదర్శి గా నియమించడం జరిగింది,తరువాత 2018 ఎన్నికలలో పార్టీ కోసం చురుగ్గా పని చేస్తున్నానని నన్ను రామాయంపేట మండల అధికార ప్రతినిధి గా నియమించడం జరిగింది.కానీ నాతో కలిసి వచ్చిన నా మిత్రులకు అత్యవసర పరిస్థితి లో ఉన్నప్పుడు ఎమ్మెల్యే స్పందించక పోవడం మరియు నాకు ఏదైనా నామినేటెడ్ పదవి అడిగితే నువ్వు ఇంకా చిన్న పిల్లోడివి, నీకు ఇంకా టైమ్ ఉందని చెప్పేసి వేరే వాళ్లకు అవకాశం ఇవ్వడం, కష్టపడ్డ కార్యకర్తలకే పదవులు కట్టబెట్టండి అని అడిగినందుకు దూరం పెట్టారు.నాకు ఇవ్వకపోయినా కనీసం సీనియర్ కార్యకర్తలకు అయినా పదవులు ఇవ్వాలి అని అడిగితే పార్టీ కార్యక్రమాలకు నన్ను దూరం పెట్టడం జరిగింది,ప్రతి పక్ష పార్టీ లో ఉన్నవారికి బీసీ కార్పొరేషన్ లోన్ లు ఇప్పించారు, నాకెందుకు ఇవ్వలేదు, నాకు ఇవ్వకపోయినా నా తరపున పేద వాళ్లకు ఇవ్వండి అని అడిగినందుకు చూద్దాం నేను న్నాను అంటూ దేవేందర్ రెడ్డి సమాధానం చెప్పారు పద్మక్క ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు సమస్య ఉందని నేరుగా అడిగే హక్కు మాకు లేదా అని అడుగుతున్నాను, ఏదైనా సమస్య గురించి ప్రశ్నిస్తే ప్రతి పక్ష నాయకుడిలాగా చూడటం, పార్టీ కార్యక్రమాలకు పిలవకపోవడం అంటే పొమ్మనలేక పొగపెడుతున్నారు.పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి మీ నాయకత్వాన్ని నమ్ముకున్న వాళ్ళని పార్టీ బలోపేతానికి కృషి చేసిన సీనియర్ నాయకులను కార్యకర్తలను, దూరం పెట్టిన పద్మక్క ఆపద ఉంది అంటే పక్కన వచ్చి నిలబడే నాయకులు, ఎంతో మందిని నాయకులు గా చేసిన రాజకీయ గురువు, ఎల్లప్పుడూ ప్రజా క్షేత్రం లో ఉంటూ ప్రజల కోసమే ప్రతి క్షణం ఆలోచించే నాయకులు డైనమిక్ లీడర్ మా అభిమాన నాయకులు సరాఫ్ యాదన్న నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నాం, మా సరాఫ్ యాదన్న మీద మాకు చాలా నమ్మకం ఉంది ఆ నమ్మకం తోనే మా boss ఎక్కడ ఉంటే అక్కడ ఉంటూ boss నాయకత్వం లో పార్టీ కి విధేయుడిగా అహర్నిశలు కష్టపడతానని తెలియజేస్తున్నాను. మమ్మల్ని ఎప్పటికీ మోసం చేయని గొప్ప వ్యక్తి సరఫ్ యాదన్న. ఆయన ఎక్కడుంటే మేము అక్కడే ఉంటాం. ఆయన ఏ పార్టీలో ఉన్న నమ్ముకున్న వారిని మోసం చేయడు. అందుకే గుర్తింపు లేని పార్టీలో ఉండటం కంటే పార్టీ మారి యాదన్నతో ముందు ఉంటాను.

# పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు




**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 13 ( సిరిన్యూస్ ):** పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు పాల్పడితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి. రమేష్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర గారి ఆదేశాల మేరకు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి బి రమేష్ గురువారం జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అవగాహన కల్పించారు. పి ఓ ఎస్ హెచ్ చట్టం 2013 పని ప్రదేశాలలో స్త్రీలపై లైంగిక వేధింపులు జరపరాదని, జరిపిన వారు కఠినంగా శిక్షించబడతారని తెలిపారు. మహిళా ఉద్యోగులు కార్మికులు ఎక్కడైనా లైంగిక వేధింపులకు గురైతే ఫిర్యాదు ఇవ్వవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీధర్ రావు, అటవీ శాఖ ఉద్యోగులు, ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో క్రమశిక్షణ ముఖ్యం

- రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 13(సిరి న్యూస్):** రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నంగునూరు విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, సిద్దిపేట షీటీమ్ సిబ్బంది అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత అన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ , ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించడం జరిగింది.




# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**సిద్దిపేట, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్):** తోర్నాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి.. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను కళాశాల ప్రొఫెసర్లు ఏర్పాటు చేశారు. 211 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు స్థానిక కళాశాల జట్టుతోపాటు కంపాసాగర్, పాలెం, మాల్తుమ్మెద, జోగిపేట, తోర్నాల, రుద్రూరు, మధిర, కంది, జమ్మికుంట, బసంతపూర్, నారాయణపేట కళాశాలల జట్లు పాల్గొంటున్నాయి. ప్రతి కళాశాల నుంచి 20 మంది నుంచి 25 మంది చొప్పున మొత్తం 211 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను డా. సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ఈరోజు ఉదయం జ్యోతిప్రజ్వలన చేసి, జెండా ఊపి ప్రారంబించారు. మధ్య మండల వ్యవసాయ ఉప సంచాలకులు డా. ఉమారెడ్డి, యూనివర్సిటీ క్రీడా పోటీల పరిశీలకులు సురేష్, జిల్లా వ్యవసాయ అధికారిని టి. రాధిక, తోర్నాల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. శ్రీదేవి పాల్గొన్నారు.

